శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు మాఘ మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - ఉ. 6:45 సూర్యాస్తమయం - సా. 6:14 తిథిజి చవితి రా. 2:17ం వరకు తరువాత పంచమి సంస్కృత వారం భాను వాసరః నక్షత్రం హస్త తె. 4:26ం వరకు తరువాత చిత్తా యోగం ధృతి ఉ. 8:02 వరకు కరణం బవ మ. 1:03 వరకు భాలవ రా. 2:17ం వరకు వర్జ్యం ఉ. 11:03 నుండి మ. 12:50 వరకు దుర్ముహూర్తం సా. 4:42 నుండి సా. 5:28 వరకు రాహుకాలం సా. 4:48 నుండి సా. 6:14 వరకు యమగండం మ. 12:30 నుండి మ. 1:56 వరకు గుళికాకాలం మ. 3:22 నుండి సా. 4:48 వరకు బ్రహ్మముహూర్తం తె. 5:09 నుండి తె. 5:57 వరకు అమృత ఘడియలు రా. 9:47 నుండి రా. 11:34 వరకు అభిజిత్ ముహూర్తం మ. 12:07 నుండి మ. 12:53 వరకు

e-paper

# ఈ -కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం



ఆ పనుల నుంచి బయటకు రండి

రకుల్ ప్రీత్‌సింగ్

సినీ కబుర్లు





ఆదివారం | 16-2-2025 | హైదరాబాద్ | e-kaburu.com


# మోదీని వ్యక్తిగతంగా అనలేదు

## పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పా..

- ప్రధాని మోడీ కులంపై మరోసారి సీఎం రేవంత్ రెడ్డి హాట్ కామెంట్స్
- తెలంగాణలో బీసీ కులగణన పూర్తి చేసిన ఏకైక ప్రభుత్వం మనదే
- కులగణనలో తప్పు ఉందని నిరూపించగలిగితే చూపించండని విపక్షాలకు సవాల్
- ఎన్యుమరేటర్లకు 150 ఇళ్ల చొప్పున సర్వే బాధ్యతలు
- కేసీఆర్ సర్వేలో కేవలం 4 కేటగిరీలు, తెలంగాణ కాంగ్రెస్ సర్వేలో 5 కేటగిరీలు
- హిందూ, ముస్లిం బీసీలను కలిపి 56% ఉన్నట్లు లెక్కలు
- 42% బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం
- రాజకీయ జోక్యం లేకుండా కమిషన్ ద్వారా ప్రాసెస్
- కేసీఆర్ సర్వేలో 82 కులాలు చూపించినా, నిజానికి 59 కులాలే ఉన్నాయని వివరణ



ప్రధాని నరేంద్ర మోడీ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో సీఎం చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'తాను ప్రధాని నరేంద్ర మోడీని వ్యక్తిగతంగా దూషించలేదు. ప్రధాని హెూదాను అగౌరవపర్చలేదు. పుట్టుకతోనే ఆయన బీసీ కాదు అని మాత్రమే చెప్పాను. మోడీకి నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే జన గణనలో కులగణన చేసి చూపించాలి' అని డిమాండ్ చేశారు.

**ఈ-కబురు,న్యూఢిల్లీ**

ఫిబ్రవరి 15 : అంతేకాదు.. తమ నాయకుడు రాహుల్ గాంధీతో తనకు ఎలాంటి గ్యాప్ లేదని స్పష్టం చేశారు. గ్యాప్ ఉన్నట్లు విపక్ష నేతలే క్రియేట్ చేశారని.. అవన్నీ ఊహాగానాలే అని అన్నారు. రాహుల్ గాంధీ గైడెన్స్‌తోనే పనిచేస్తున్నట్లు తెలిపారు. రాహుల్ ఎజెండాను ముఖ్యమంత్రిగా నెరవేర్చడమే నా పని అని వెల్లడించారు. 'దేశంలో ఎవరూ చేయలేని విధంగా బీసీ కులగనన చేశాం. మిస్ అయిన వారి కోసం మరోసారి కులగణన చేస్తున్నాం. జనం స్వయంగా చెప్పిన వివరాలే రికార్డుల్లో నమోదు చేశాం. కులగణనలో ఒక్క తప్పు ఉన్నా చూపించండి' అని విపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. ఒక్కో ఎన్యుమరేటర్‌కి 150 ఇళ్ళు కేటాయించినట్లు చెప్పారు. కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వేలో 4 కేటగిరీలు మాత్రమే చూపారు. అందులో బీసీలు 51% శాతం, ఎస్సీలు 18%, ఎస్టీలు 10% శాతం, మిగతావాళ్ళు 'ఓసీ'లుగా చూపారని అన్నారు. తాము చేసిన సర్వేలో మొత్తం 5 కేటగిరీలుగా విభజించి, ముస్లింలలో ఉన్న బీసీలను కూడా కలిపి చెప్పామని స్పష్టం చేశారు. ఆ ప్రకారం హిందూ, ముస్లిం బీసీలంతా కలిసి 56% అయ్యారని అన్నారు.'42% బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం తీసుకొచ్చి, పార్లమెంట్ ఆమోదానికి పంపిస్తాం. రాజకీయ జోక్యానికి తావులేకుండా కమిషన్ ద్వారానే ప్రాసెస్ చేస్తున్నాం. (మిగతా 2 వ పేజీలో)



2

# బిల్డర్స్‌కు హైదరాబాద్ స్వర్గధామం

- గ్రీన్ తెలంగాణ సమ్మిట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- హైదరాబాద్ అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయింపు
- ఫ్యూచర్ సిటీని నెట్ జీరో సిటీగా అభివృద్ధి
- బిల్డర్స్‌కు సంపూర్ణ సహకారం, అవసరమైన వసతుల కల్పన
- హైదరాబాద్‌ను గ్రీన్ సిటీగా మార్చేందుకు ప్రత్యేక విధానాలు
- 2030 నాటికి 20,000 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యం
- 2035 నాటికి 40,000 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ సాధన
- రోడ్లు, ఫ్లైవోవర్లు, మెట్రో విస్తరణతో హైదరాబాద్ అభివృద్ధి
- పరిపాలన సంస్కరణలతో 'తెలంగాణ రైజింగ్' లక్ష్యంగా ప్రభుత్వం



2

# వారిపై పదేళ్లకు వ్యతిరేకత..వీరిపై ఏడాదికే..!

- బీఆర్ఎస్ కంటే ఎక్కువ ప్రజావ్యతిరేకత మూటగట్టుకున్న కాంగ్రెస్
- తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు పోటీ
- రాష్ట్రంలోని అన్ని వర్గాల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగింది
- నల్లగొండలో ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తమ్ రెడ్డి ప్రచారంలో కిషన్ రెడ్డి

బీఆర్ఎస్ పార్టీకి పదేళ్ల పాలనలో వచ్చిన ప్రజా వ్యతిరేకత కంటే ఎక్కువగా రాహుల్ గాంధీ నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.



# మోదీ కులం, రాహుల్ మతంపై చర్చకు సిద్ధమా?

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ అంశమే రెఫరెండమా?
- బీసీ జాబితాలో ముస్లింల చేరికను తీవ్రంగా వ్యతిరేకించిన బీజేపీ
- మతపరమైన రిజర్వేషన్లకు కేంద్రం వ్యతిరేకమని స్పష్టం
- బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతోందని విమర్శ
- కులగణన సక్రమమైతే రీ-సర్వే ఎందుకు?
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాన మంత్రి మోదీది ఏ కులం? రాహుల్ గాంధీది ఏ మతం అనే అంశాలపై చర్చకు తాము సిద్ధమని, ఇదే అంశాన్ని రెఫరెండంగా భావిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లోకి వెళదామా? అంటూ కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసిరారు.

**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 15 : కుల గణన తప్పుల తడక, బీసీ జాబితాలో ముస్లింలను కలపడంపట్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత నెలకొందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రధాని కులంపై సీఎం రేవంత్ రెడ్డి అవాకులు పేలుతున్నారని మండిపడ్డారు.

(మిగతా 2 వ పేజీలో)



మేఘాలయలో కలుద్దాం!

ఉత్తరాఖండ్‌లో ముగిసిన 38వ జాతీయ క్రీడలు

ఆట



మెటా ఇండియా-యూఎస్ సముద్రగర్భ కేబుల్ ప్రాజెక్ట్

బిజినెస్

# రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ భేటీ

- రాష్ట్ర రాజకీయాలు, తాజా పరిణామాలపై 45 నిమిషాల చర్చ
- పీసీసీ కొత్త కార్యవర్గం, కేబినెట్ విస్తరణ, నామినేటెడ్ పదవులపై చర్చ
- కుల గణన, ఎస్సీ వర్గీకరణ అంశాలను రాహుల్‌కు వివరించిన రేవంత్
- భారీ బహిరంగ సభలకు రాహుల్‌ను ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానం
- సూర్యాపేటలో బీసీ కుల గణన, మెదక్‌లో ఎస్సీ వర్గీకరణ సభలు ప్లాన్
- అధిష్టానం అసంతృప్తిగా ఉందనే ప్రచారాన్ని ఖండించిన రేవంత్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీతో శనివారం భేటీ అయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. రాష్ట్ర రాజకీయాలు, తాజా పరిణామాలతో సహా పలు కీలకాంశాలపై రాహుల్‌తో సుమారు 45 నిమిషాలపాటు చర్చించారు.



**ఈ-కబురు,న్యూఢిల్లీ**

ఫిబ్రవరి 15 : పీసీసీ నూతన కార్యవర్గం, కేబినెట్ విస్తరణ, నామినేటెడ్ పదవులు, ఎమ్మెల్యేల ప్రత్యేక సమావేశాలు.. తదితర అంశాలతో వీళ్ల మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. అలాగే.. కులగణన, ఎస్సీ వర్గీకరణ పూర్తి చేసిన నేపథ్యంలో వాటి గురించి రాహుల్‌కు సీఎం రేవంత్ వివరించిన ట్లు సమాచారం. తెలంగాణలో భారీ బహిరంగ సభలు ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో దానికి ముఖ్యఅతిథిగా రావాలని రాహుల్‌ను రేవంత్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఏఐసీసీ అగ్రనేతలతో భారీ బహిరంగ సభలకు తెలంగాణ కాంగ్రెస్ ప్లాన్ చేస్తోంది. పొలిటికల్ మైలేజ్ వచ్చేలా.. సూర్యాపేటలో బీసీ కుల గణన, మెదక్‌లో ఎస్సీ వర్గీకరణ భారీ సభలు నిర్వహించాలనుకుంటోంది. ఇదిలా ఉంటే.. రేవంత్ విషయం లో అధిష్టానం అసంతృప్తిగా ఉందని, ఈ కారణం చేతనే రాహుల్ గాంధీతో ఆయనకు గ్యాప్ నెలకొందనే ప్రచారం నడిచింది. అయితే.. అదంతా ఉత్త ప్రచారమేనని తెలంగాణ కాంగ్రెస్ కొట్టిపారేయగా, తాజాగా రాహుల్‌తో భేటీ అనంతరం సీఎం రేవంత్ కూడా స్వయంగా ఖండించారు.

# బిల్డర్స్‌కు హైదరాబాద్ స్వర్గధామం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 15 : బిల్డర్స్‌కు హైదరాబాద్ స్వర్గధామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ నోవాటెల్ ల జరిగిన గ్రీన్ తెలంగాణ సమ్మిట్ సమావేశంలో మల్లు భట్టి విక్రమార్క హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో బిల్డర్స్ కు సంపూర్ణ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ ను గ్రీన్ సిటీగా మార్చేందుకు పలు విధాన నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు. అభివృద్ధి దేశాల బాటలో తెలంగాణను నడిపిస్తామని స్పష్టం చేశారు.రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కేవలం హైదరాబాద్ అభివృద్ధికి 10వేల కోట్లు కేటాయించినట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. మా ప్రభుత్వ డ్రీమ్ ప్రాజెక్టు ఫ్యూచర్ సిటీని నెట్ జీరో సిటీగా ఎంవోయూ ఈ రోజు చేసుకున్నామని వెల్లడించారు. ప్రపంచంలోనే ఇది తొలి నెట్ జీరో సిటీ కాబోతుందని తెలిపారు. సబ్సీడీలు ఇస్తే రియల్ ఎస్టేట్ రంగం మరింత విస్తరించేదంటున్నారని... అయితే కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకునే మా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. బిల్డర్స్‌కు కావాలసిన వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రీన్ ఎనర్జీ దిశగా హైదరాబాద్ నగరాన్ని తీర్చి దిద్దేందుకు ఎలక్ట్రిక్ వెహికల్స్ విధానం తెచ్చామని..రెవెన్యూ తగ్గినా వాటికి రాయితీలు ఇస్తున్నామన్నారు. డిజిల్ వాహనాలను క్రమంగా ఈవీలుగా మార్చే ప్రక్రియను ప్రోత్సహిస్తుందన్నారు. మూసీ పునరుజ్జీవ కార్యక్రమాన్ని మైలురాయిగా చేపట్టామని..ఎంత ఖర్చయినా దీన్ని అమలు చేసి తీరుతామన్నారు. గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025ను మా ప్రభుత్వం అమలు చేస్తున్న క్రమంలో దావోస్ నుంచి 1లక్ష 80వే కోట్ల పెట్టుబడులు వచ్చాయని..మరిన్ని పెట్టుబడులు వస్తాయన్నారు. 2030కల్లా 20వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యంగా పెట్టుకున్నామని.. 2035కల్లా 40వేల మెగావాట్లను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. హైదరాబాద్ నగరం అభివృద్ధికి రోడ్లు, లింక్, ఎలివేషన్ రోడ్లు, ఫ్లైవోర్లు, మెట్రోల విస్తరణ చేపట్టనున్నామని..పరిపాలన సంస్కరణలు కూడా జోడించి తెలంగాణ రైజింగ్ దిశగా నగరాన్ని ముందుకు తీసుకెలుతామన్నారు.

# మోదీని వ్యక్తిగతంగా అనలేదు

(మొదటి పేజీ తరువాయి)



కేసీఆర్ సర్వేలో ఎస్సీలు 82 కులాలుగా చూపారు. కానీ ఉన్నవి 59 కులాలే అని చెప్పారు. స్పెల్లింగ్ తప్పుగా ఎంట్రీ అయినా దాన్ని మరో కులంగా చూపారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరు ఏమనుకున్నా, ఎలాంటి విమర్శలు చేసినా నేను పట్టించుకోను. మోడీ క్యాస్ట్ విషయంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పిన తేదీనే తాను అంగీకరిస్తున్నాను' అని అన్నారు.

అంతకుముందు సోనియా, రాహుల్ గాంధీలతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. కేబినెట్ విస్తరణ, పీసీసీ కార్యవర్గంపై చర్చించలేదని స్పష్టం చేశారు.



# కుల సర్వేను చట్టబద్ధం చేయడానికి త్వరలో తీర్మానం

## మంత్రి పొన్నం ప్రభాకర్

**ఈ-కబురు,హుస్నాబాద్**

ఫిబ్రవరి 15 : దేశంలో మొట్టమొదటిసారిగా ఎవరికి ఎంతో వారికి అంత కావాలని దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కుల సర్వే చేస్తామని చెప్పిన దానిలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పక్షాన లక్ష మంది ఉద్యోగులను నియమించి 150 ఇళ్లకు ఒకరు చొప్పున కుల సర్వే నిర్వహించి శాసనసభలో ప్రవేశపెడితే రాజకీయ పార్టీలు అరకొర మద్దతు ఇచ్చి వారి బుద్ధిని చాటుకున్నాయని, రిజర్వేషన్ల ప్రక్రియ కోసం జరుగుతున్న కులాల సర్వేలో అవమానపరిచే విధంగా మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. శనివారం క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం చేసిన సర్వే ను చట్టబద్ధం చేయడానికి క్యాబినెట్ లో పెట్టి తెలంగాణ జనాభా లెక్కల్లో 56 శాతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని అలాగే క్యాబినెట్ లో తీర్మానం తో పాటు శాసనసభలో చట్టం తీసుకోబోతున్నట్లు పేర్కొన్నారు. రాజకీయ, విద్య, ఉపాధి అవకాశాల్లో బలహీనవర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశానికి బిజెపి మద్దతు ఇస్తుందా వ్యతిరేకిస్తుందా చెప్పాలన్నారు. ఈ ప్రతిపాదనను ఢిల్లీలో ప్రధానమంత్రికి చెప్పి ఒప్పిస్తారా అని బీజెపి నాయకులను ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు 42 శాతం రిజర్వేషన్ల ను కేంద్రం నుంచి అన్ని రకాల చట్టపరమైన చర్యలు తీసుకునే క్రియాశీలకమైన పాత్ర పోషిస్తే బలహీన వర్గాల దృష్టిలో ఉంటారని అన్నారు. వెనుకబడిన వారిని ముందుకు తేవాలి ముందున్న వారు వెనుకబడ్డ వారికి సహకారం ఇవ్వాలి అంతేగాని మాటలను వక్రీకరించి బలహీన వర్గాలకు అన్యాయం చేయొద్దని అన్నారు.

# వారిపై పదేళ్లకు వ్యతిరేకత..వీరిపై ఏడాదికే..!

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**ఈ-కబురు,నల్లగొండ**




ఫిబ్రవరి 15 : నల్లగొండలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ సరోత్తమ్ రెడ్డి గెలుపు కోరుతూ ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిక కిషన్ రెడ్డి రాష్ట్రంలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాలలో బీజేపీ అభ్యర్థులు సరోత్తమ్ రెడ్డి, మల్క కొమురయ్య, అంజిరెడ్డిలు పోటీలో ఉన్నారని..వారిని ఉపాధ్యాయులు, మేధావులు, పట్టభద్రులు గెలిపించాలని కోరారు. ఈ మూడు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనన్నారు.గతంలో గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీలంటే శాసన మండలిలో ప్రభుత్వాన్ని చర్చల్లో చీల్చిచెండేవారని..ప్రస్తుతం పాలక పార్టీలకు సలామ్ లు కొట్టేవారు వస్తున్నారన్నారు. దీంతో ఆయా వర్గాల ప్రజల పరిష్కారం సాధ్యపడటం లేదన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలలో ఈ రోజు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత నెలకొందన్నారు. శాసన మండలి ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు ఉపాధ్యాయ, విద్యావంతులు, తెలంగాణ ఉద్యమ జేఏసీలోని సంఘాలు సహకరిస్తున్నాయన్నారు.కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో జాబ్ క్యాలెండర్ వేస్తామని చెప్పి.. 2024 డిసెంబర్ లోపల 2లక్షల ఉద్యోగాల భర్తీని ప్రకటించి అందుకు చర్యలు తీసుకోకపోవడాన్ని ఈ రోజు నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారన్నారు. ఆరు గ్యారంటీల అమలు జరుగడం లేదని.. అమలు చేసే శక్తి కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదన్నారు. ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తామని, యూనివర్సీటీలను అప్ గ్రేడ్ చేస్తామని చెప్పారని, రూ.4వేల నిరుద్యోగ భృతి ఇస్తామని ఇవ్వలేదన్నారు. పీఆర్సీ, డీఏలు అమలు కావడం లేదని..ఆరు డీఏలు పెండింగ్ లో ఉన్నాయన్నారు.రిటర్మెంట్ బెనిఫిట్స్ కూడా ప్రభుత్వం ఇవ్వకలేకపోతుందన్నారు. 8వేల కోట్ల ఫీజురీఎంబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందిపడుతున్నారన్నారు. చివరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ స్కాలర్ షిప్ లు కూడా ఇవ్వడం లేదన్నారు. గురుకులాల్లో విద్యార్థులు ఆత్మహత్యల పాలవుతున్నారన్నారు. విద్యార్థినిలకు స్కూటీలు ఇస్తామని ఇవ్వలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి భారీ ప్రకటనలు చేస్తూ చిన్న హామీలను కూడా అమలు చేయడం లేదన్నారు. రైతు రుణమాఫీ పూర్తి కాలేదని..రైతుభరోసా, రైతు కూలీలకు ఆర్థిక సహాయంపై పిల్లిమెగ్గలు వేస్తుందని విమర్శించారు.మహిళలకు ఇస్తామన్న రూ.2,500, వృద్ధుల పెన్షన్ ల పెంపు అతిగతి లేదన్నారు. జీవో 317పైన 50వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు దరఖాస్తుందించగా..వాటిని పరిష్కరించలేదని గుర్తు చేశారు. విద్యా రంగంలో అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని..అందుకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కిషన్ రెడ్డి కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల కోసం తెలంగాశ విద్యావంతులు, మేధావులు, కళాకారులు, పట్టభద్రులు బీజేపీని గెలిపించాలని కోరారు. కేంద్రంతో నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశ ప్రగతికి చేస్తున్న కృషికి మద్ధతునివ్వాలన్నారు. కేంద్రం తెలంగాణ అభివృద్ధికి తీసుకున్న చర్యలను వివరించారు.

# మోదీ కులం, రాహుల్ మతంపై చర్చకు సిద్ధమా?

(మొదటి పేజీ తరువాయి)

ముస్లింలను బీసీ జాబితాలో కలిపి రిజర్వేషన్ల జాబితాను కేంద్రానికి పంపితే ఆమోదించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. "మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం. ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి పంపితే ఆమోదించే ప్రసక్తే లేదు. ఈ విషయం తెలిసి కూడా కాంగ్రెస్ డ్రామాలాడుతోంది. ప్రజలకు, బీసీ సంఘాలకు ఈ విషయం తెలుసు"అని వ్యాఖ్యానించారు. ఈరోజు హైదరాబాద్ లోని టూరిజం ప్లాజాలో ఎనిమీ ప్రాపర్టీస్ (శత్రు ఆస్తులు)పై కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ పై విధంగా స్పందించారు. ఏమన్నారంటే.... తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ పై సమీక్ష నిర్వహించాం. రంగారెడ్డి, హైదరాబాద్, కొత్తగూడెం, వికారాబాద్ జిల్లాల్లోని ఎనిమీ ప్రాపర్టీస్(శత్రు ఆస్తులు) ఉన్నాయి. చాలా ఆస్తులు ఆక్రమణలు జరిగాయి. వాటిని ఏ విధంగా స్వాధీనం చేసుకోవాలి. నిబంధనలకు అనుగుణంగా పొజిషన్ లో ఉన్న సామాన్య ప్రజలు, రైతులకు ఇచ్చేందుకు ఉన్న అవకాశాలేమిటి? అనే అంశాలపై పూర్తిస్థాయిలో సర్వే, రికార్డ్స్ పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరాము. గతంలో పాకిస్తాన్ తో యుద్దం సందర్భంగా ఇండియా నుండి పాకిస్తాన్ వెళ్లిన ప్రజలు, ఇక్కడ తమ ఆస్తులను వదిలేసి వెళ్లారు. అట్లాగే పాకిస్తాన్ నుండి ఇండియాకు వచ్చిన వాళ్లు అక్కడ తమ ఆస్తులను వదిలేశారు. అయితే ఆ ఆస్తులు పాకిస్తాన్ ఒప్పందాన్ని ఉల్లంఘించి అమ్మేసుకుంది. ఈ నేపథ్యంలో దేశంలోని ఎనిమీ ప్రాపర్టీస్ ను కూడా అమ్మేసి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలని నిర్ణయించాం. తెలంగాణలో దాదాపు రూ.10 వేల కోట్ల విలువైన ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయని అంచనా వేస్తున్నాం. మార్చి నెలాఖరులోపు ఆయా ఆస్తులకు సంబంధించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించాం.మనిషి పుట్టిన వెంటనే కులం పేరు పెడతామా? రేవంత్ రెడ్డికి అట్లనే చేశారా? ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉంటూ ప్రధానిపై మాట్లాడేటప్పుడు అవాకులు, చవాకులు మాట్లాడతారా? రేవంత్ విజతకే వదిలేస్తున్నా. మోదీ ముమ్మాటికీ బీసీనే. 1994లోనే గుజరాత్ లోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే మోదీ కులాన్ని బీసీ జాబితాలో చేర్చింది. ఈ దేశంలోని వెనుకబడిన వర్గాలు, అగ్రవర్ణ పేదలు, దళిత జాతి మొత్తం మోదీ తొలిసారి ప్రధానమంత్రి కాగానే సంబురాలు చేసుకున్నారు. మోదీ సైతం తన తొలి కేబినెట్ లో 27 మంది బీసీలను మంత్రులుగా చేశారు. అట్లాగే 12 మంది దళితులను, 8 మంది ఎస్టీలను మంత్రులుగా చేశారు. మరి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఎంత మంది బీసీలున్నారు? ఇద్దరు మాత్రమే. మరి కుల గుణన సర్వేలో 46 శాతం మంది బీసీలున్నట్లు మీ ప్రభుత్వం లెక్క తేల్చింది. అంతకుముందు కేసీఆర్ హయాంలో సర్వే చేస్తే 51 శాతం బీసీలున్నట్లు తేల్చారు. ఈ లెక్కన మీ ప్రభుత్వంలో ఎంత మంది మంత్రులుండాలి? మరి మీరు ఎంత మందికి అవకాశం కల్పించారు? అసలు మోదీ కులం గురించి చర్చించాల్సిన అవసరం ఏముంది? ఆ విషయానికొస్తే... రాహుల్ గాంధీ కులం, మతం, జాతి గురించి చర్చ చేయాలి. ఎందుకంటే రాహుల్ గాంధీ తాత ఫిరోజ్ ఖాన్. ఆయన తల్లి సోనియాగాంధీ క్రిస్టియన్. ఇటలీ దేశస్తురాలు. మరి రాహుల్ ఏ కులమని ప్రోత్సహిస్తున్నారు. రాహుల్ కు ఒక కులం లేదు, మతం లేదు, జాతి లేదు. మరి అట్లా చర్చ చేయాలంటే టెన్ జన్ ఫథ్ నుండే రాహుల్ కులం, మతం గురించి చర్చ చేద్దామా? దీనికి రేవంత్ ఏం సమాధానం చెబుతారు. రేవంత్ తీరు కొరివితో తలగోక్కోవడమంటే ఇదే. రేవంత్ కు దమ్ముంటే... మోదీ బీసీయా కాదా? రాహుల్ గాంధీ కులం, మతంపై ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెఫరెండంగా భావిద్దామా? నేనడుగుతున్నా 6 గ్యారంటీలపై ప్రజలు నిలదీస్తుంటే వాటిపై చర్చ చేయకుండా, సమాధానం చెప్పకుండా రేవంత్ రెడ్డి డైవర్షన్ పొలిటిక్స్ చేస్తున్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల భ్రుతి ఇస్తామన్నరు. తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నరు. ఉద్యోగులను పీఆర్సీని అమలు చేస్తామన్నారు. కానీ ఏమీ చేయలేదు. నిరుద్యోగుల పక్షాన కొట్లాడి జైలుకు పోయింది బీజేపీ. వాళ్లకు అండగా ఉన్నది బీజేపీ. ఇచ్చిన మాట ప్రకారం రోజ్ గార్ మేళా కింద 9.25 లక్షల ఉదయోగాలను భర్తీ చేసింది బీజేపీ ఆధ్వర్వలోని కేంద్ర ప్రభుత్వం. మరి మీరు చేసిందేమిటి? 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి 50 వేల మందికి ఉద్యోగాలిచ్చినట్లు చెప్పుకుంటున్నారు. సిగ్గుండాలే. బీసీ జాబితాలో ముస్లింలను కలిపితే కేంద్రం ఒప్పుకునే ప్రసక్తే లేదు. మతపరమైన రిజర్వేషన్లుకు మేం వ్యతిరేకం. ఈ విషయం తెలిసి కూడా కేంద్రంపై నెట్టి రాజకీయం చేయడానికి రేవంత్ రెడ్డి డ్రామాలాడుతున్నారు. కాంగ్రెస్ కు దమ్ముంటే బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించాలి. అట్లాగే పూర్తిస్థాయిలో కులగణన చేసి బీసీ జనాభా లెక్క తేల్చాలి. ఆ తరువాత కేంద్రానికి పంపితే ఒప్పించి ఆమోదింపజేసే బాధ్యత మేం తీసుకుంటాం. అంతే తప్ప బీసీ జాబితాలో ముస్లింలను కలిపి రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్రానికి పంపితే ఒప్పుకునే ప్రసక్తే లేదు. మత రిజర్వేషన్లను వ్యతిరేకించి తీరుతాం. అది తెలిసి కూడా కేంద్రానికి పంపిస్తాం... ఆమోదించాలని మాట్లాడటం విడ్డూరం. అసలు బీసీ జాబితాలో ముస్లింలను కలపడంవల్ల బీసీలకు దక్కాల్సిన విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో, నిధులు కేటాయింపులతో తీవ్రమైన అన్యాయం జరిగే ప్రమాదముంది. ఇప్పటికే ముస్లింలకు మైనారిటీ కోటాలో లాభం చేకూరుస్తున్నారు. ఈడబ్ల్యూఎస్ కొటాలోనూ లబ్ది పొందుతున్నారు. మళ్లీ బీసీ జాబితాలో కలపడం ఏంది? అట్లా చేస్తే బీసీ స్థానాల్లో ముస్లింలు పోటీ చేసి గెలుస్తారు. అప్పుడు బీసీలకు పూర్తిగా అన్యాయం జరుగుతుంది. ఇగ బీసీలకు చేసిన లాభమేంది? కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు. ఒకవర్గానికి మేలు చేసేందుకు బీసీలను రాచిరంపాను పెడుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లంతా తమ ఓటును ఆయుధంగా మార్చుకుని కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని కోరుతున్నా....

కాంగ్రెస్ కులగణన సక్రమమైతే రీ సర్వే ఎందుకు చేస్తున్నారు? తెలంగాణలో 3 కోట్ల 95 లక్షల ఆధార్ కార్డులున్నట్లు నివేదికలున్నయ్. ఆధార్ తీసుకోని వారి శాతం మరో 10 శాతం ఉన్నట్లు చెబుతున్నారు. ఈ లెక్కన తెలంగాణ జనాభా 4 కోట్ల 30 లక్షలు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుల గణన సర్వే చేసి 3 కోట్ల 70 లక్షల జనాభా ఉన్నట్లు తేల్చుడమేంది? మిగిలిన 60 లక్షల మంది ప్రజలేమైపోయారు? కాంగ్రెస్ చంపేసిందా? మీకు దమ్ముంటే ఇంటింటికీ వెళ్లి కుల గణన చేయాలి. ఇంటింటికీ వెళ్లి సర్వే చేసి కేంద్రానికి పంపాలి. అంతే తప్ప హిందూ జనాభా తగ్గించి ముస్లిం జనాభా పెంచి నివేదిక పంపుతామంటే ఊరుకునే ప్రసక్తే లేదు...



# ఆ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించండి

- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని ప్రాంతాల్లో నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సూచనలు
- ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్ల నిర్మాణానికి బడ్జెట్‌లో నిధుల కేటాయింపు
- ఇందిరమ్మ ఇండ్లు - ఆరు గ్యారంటీల అమలులో భాగమని స్పష్టం
- కోర్టు కేసుల్లో ఉన్న ప్రభుత్వ భూములను సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచన
- ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు చుట్టూ శాటిలైట్ టౌన్‌షిప్‌లు అభివృద్ధి
- మధ్యతరగతి ప్రజలకు ఎల్ఐజి, ఎంఐజి, హెచ్ఐజి ఇండ్ల నిర్మాణ ప్రణాళిక
- డిజిటల్ భూ సర్వే కోసం ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని సూచన
- అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాల కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు
- ప్రభుత్వ భవనాలపై గ్రీన్ ఎనర్జీ సోలార్ విద్యుత్ ఏర్పాటుకు ఆదేశాలు
- సంపద సృష్టించి ప్రజలకు పంచడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం



## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 15 : రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేనటువంటి ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హౌసింగ్ అధికారులకు సూచించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రెవిన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ ఉన్నతాధికారులతో 2025-26 సంవత్సర బడ్జెట్ ప్రతిపాదనల పై మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి లతో కలిసి సమీక్షించారు. ఈ సమావేశానికి ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, రెవిన్యూ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ ఎండి గౌతమ్. ఐ అండ్‌పీఆర్ కమిషనర్ హరీష్ తదితరులు హాజరయ్యారు. ఈ క్రమంలో వారినుద్దేశించి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి ఈ ఏడు ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్ల చొప్పున బడ్జెట్‌లో నిధులు కేటాయించిందన్నారు.ప్రభుత్వం అమలు చేసే ఆరు గ్యారంటీల అమలులో భాగమే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమని భట్టి విక్రమార్క అన్నారు. వివాదాల కారణంగా కోర్టు కేసుల్లో ఉన్న ప్రభుత్వ భూములు సాధించుకోవడానికి కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. జి పి, ఏజీపీ లతో ప్రభుత్వ భూవివాద కేసులకు సంబంధించి నిరంతరం మానిటరింగ్ చేయాలన్నారు. కోట్ల రూపాయల విలువైన భూములు ప్రభుత్వానికి దక్కే విధంగా ప్రత్యేక దృష్టి పెట్టాలని రెవెన్యూ అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. సినిమా కళాకారులను ప్రోత్సహించడంతో పాటు సమాజ వికాసానికి దోహదపడే విధంగా లఘు చిత్రాలను తీసుకురావడానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఆలోచనలను, ప్రభుత్వ పథకాలను లఘు చిత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవాలని సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులకు సూచించారు.

రాష్ట్ర రాజధాని హైదరబాద్ మహానగరం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఔటర్, రీజినల్ రింగ్ రోడ్డు చుట్టూ పేద, మధ్యతరగతి ప్రజల కోసం శాటిలైట్ టౌన్ షిప్ నిర్మాణాలపై హౌజింగ్ శాఖ దృష్టి సారించాలన్నారు. హైదరాబాద్ మహానగరంలో మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేయడానికి ఎల్ఐజి, ఎంఐజి, హెచ్ఐజి ఇండ్ల నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించి, కావాల్సిన భూమి కొరకు రెవెన్యూ శాఖకు ప్రతిపాదనలు పంపించి భూమిని సేకరించుకోవాలన్నారు. గత ప్రభుత్వాలు కూకట్‌పల్లి, ఎస్ఆర్ నగర్, బర్కత్‌పుర , ఈసిఐఎల్ లాంటి ప్రాంతాల్లో హౌజింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఎల్ఐజి, ఎంఐజి, హెచ్ఐజి పేరిట ఇండ్ల నిర్మాణాలు చేయడం వల్ల ఎంతో మంది మధ్యతరగతి ప్రజలకు సొంతింటి కల నెరవేరిన విషయాన్ని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు.

డిజిటల్ భూ సర్వేకు సంబంధించి ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన కార్యాలయాల జాబితాను సేకరించి, ప్రతి నెల అద్దె చెల్లించడానికి ఆర్థిక శాఖలో ప్రత్యేకంగా ఒక సెక్షన్ ను ఏర్పాటు చేయాలన్నారు. కాలుష్యం లేనటువంటి గ్రీన్ ఎనర్జీని ప్రభుత్వం ప్రొత్సహిస్తున్నందున అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాల భవనాలపై సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సంపద సృష్టించి ఆ సంపదను ఈ రాష్ట్ర ప్రజలకు పంచడమే ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని , ఈ లక్ష్యానికి అనుగుణంగా అధికారులు ప్రత్యామ్నాయ వనరులను సమీకరించడంలో ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు.


# 'ఇంకా కోట్ల మంది వస్తున్నారు.. కుంభమేళాను పొడిగించండి'

> ప్రపంచంలోనే అత్యంత భారీ ఆధ్యాత్మిక సమ్మేళనం మరో 11 రోజుల్లో ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాను ఇప్పటిదాకా(శుక్రవారం సాయంత్రానికే) 50 కోట్ల మంది హాజరైనట్లు యూపీ ప్రభుత్వం ప్రకటించుకుంది. ఇది అమెరికా, రష్యా లాంటి అగ్రరాజ్యల జనాభా కంటే అధికం.

**ఈ-కబురు,ప్రయాగ్‌రాజ్**

ఫిబ్రవరి 15 : మహా కుంభమేళాలో పవిత్ర స్నానాలు ఆచరించేందుకు ఇంకా కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ వైపు అడుగులేస్తున్నారు. ఈ క్రమంలో కుంభ మేళాను పొడిగించాలనే డిమాండ్ తెర మీదకు వచ్చింది. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు.గతంలో మహా కుంభమేళా, కుంభమేళాల రద్దీ దృష్ట్యా 75 రోజులపాటు నిర్వహించిన దాఖలాలు ఉన్నాయి!. కానీ, ఇప్పుడు నిర్వహిస్తున్న మహా కుంభమేళా తక్కువ రోజులు నిర్వహిస్తున్నారని అఖిలేష్ అంటున్నారు. మహా కుంభమేళా కోసం ఎంతో మంది ఆశగా ప్రయాగ్‌రాజ్ వైపు వస్తున్నారు. ఈ క్రమంలో వాళ్లను నిరాశపర్చడం సరికాదు. కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా అని అన్నారాయన.

ఇదిలా ఉంటే.. ఈసారి మహా కుంభమేళాలో తొక్కిసలాట విషాదం నెలకొంది. జనవరి చివరి వారంలో మౌనీ అమావాస్య సందర్భంగా భక్తులు ప్రయాగ్‌రాజ్ ఘాట్‌ల వద్ద ఎగబడడంతో బారికేడ్లు విరిగిపడ్డాయి. దీంతో తోక్కిసలాట జరగ్గా ముప్పై మంది మరణించారు. అయితే.. మృతుల సంఖ్యను యూపీ ప్రభుత్వం దాస్తోందని అఖిలేష్ ఆరోపించారు. అంతేకాదు.. నిర్వహణ విషయంలో యోగి సర్కార్ విఫలైమందని, భారత సైన్యానికి కుంభమేళా బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు కూడా. మహా కుంభమేళా కోసం క్యూ కడుతున్న భక్తుల సంఖ్య తగ్గడం లేదు. రైళ్లు, బస్సులు నిండిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో దర్శనమిస్తున్నాయి. కిందటి వారం ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్ ప్రయాగ్ రాజ్ రూట్‌లో నెలకొనడం చూశాం. ఇంకోవైపు.. జనాల తాకిడితో ప్రయాగ్‌రాజ్ సంగమ రైల్వే స్టేషన్‌ను తాత్కాలికంగా మూసేశారు.ఇదిలా ఉంటే.. జనవరి 13వ తేదీన పౌష పూర్ణిమతో మహా కుంభమేళా ఆరంభమైంది. కుంభమేళా అయినా, మహా కుంభమేళా అయినా గ్రహాల స్థితిగతులు.. శాస్త్రాలను.. తదితరాలను అనుసరించి 45 రోజులపాటు కొనసాగుతాయి. ఈ ఏడాది మహా కుంభమేళా.. ఫిబ్రవరి 26 శివరాత్రి పర్వదినంతో ముగియనుంది.



# సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ఈటల

- సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా ఈటల నివాళులు
- లంబాడి జాతి చరిత్ర, సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం
- ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పుట్టి 12 కోట్ల బంజారా ప్రజలకు ఆదర్శంగా నిలిచిన సేవాలాల్
- లంబాడి జాతి భూమి, కష్టం, ధర్మాన్ని నమ్ముకున్న జాతి
- నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి చర్యలు
- మహారాష్ట్రలో సేవాలాల్ స్ఫూర్తి కేంద్రం ఏర్పాటు
- దేశంలోని అణగారిన వర్గాల కోసం మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉంది
- లంబాడి జాతి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటుపడతామన్న ఈటల



**ఈ-కబురు,మేడ్చల్ మల్కాజిగిరి**

ఫిబ్రవరి 15 : లంబాడి కమ్యూనిటి సంస్కృతి, చరిత్ర భవిష్యత్తు తరాలకు అందించేందుకు భారతీయ జనతా పార్టీ మీకు అండగా ఉంటుందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రాజా బొల్లారం తండాలో ఇవాళ జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడిన ఈటల.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పుట్టి దేశంలో ఉన్న 12 కోట్ల మంది బంజారా జాతికి ఆరాధ్యుడయ్యాడు. ఈ జాతికి నడవడిని అందించి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. ఇవాల్టికి కూడా గూడుకు, ఉపాధికి దూరమై కష్టనష్టాలు అనుభవిస్తున్న జాతి లంబాడా జాతి అన్నారు. ఆనాడు పరాయి పాలనకు వ్యతిరేకంగా భూమాతను కాపాడడం కోసం, స్వేచ్ఛ కోసం జరిగిన పోరాటంలో లంబాడి జాతి సాహసవంతమైన పాత్ర పోషించిందన్నారు.

వీరంతా భూమిని, కష్టాన్ని, ధర్మాన్ని నమ్ముకున్నవారు, ఈ బాధలన్నీ బయటపడే రోజు త్వరలోనే వస్తుందని చెప్పారు. మోడీ ప్రధాని అయ్యాక మన గౌరవం కాపాడేలా అనేక చర్యలు తీసుకుంటున్నారు. మహారాష్ట్రలో స్ఫూర్తి కేంద్రం ఏర్పాటు చేశారు. ఆదివాసీ గిరిజన మహిళను దేశ రాష్ట్రపతిని చేశారని గుర్తు చేశారు. అణగారిన జాతులు, వర్గాలు, అణిచివేతకు గురయ్యే వారిపట్ల నరేంద్ర మోడీ కమిట్మెంట్ చెప్పాల్సిన అవసరం లేదన్నారు. మీరు గెలిపించుకున్న బిడ్డగా మీ ఊరు వాడిగా మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పిలిస్తే పలుకుతానని భరోసా ఇచ్చారు. బోజ్యానాయక్ అమరత్వంతో ఏర్పడ్డ తెలంగాణలో మీ అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. సేవాలాల్ జయంతి ఉత్సవాలను అధికారికంగా దేశవ్యాప్తంగా జరపాలని ఇటీవలే కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశామని కలిసి సేవాలాల్ మహారాజు జయంతిని అధికారికంగా జరపాలని విజ్ఞప్తి చేశామన్నారు. ఈ జాతి గొప్పతనం గురించి, జాతి సమస్యల గురించి మోడీకి పూర్తి అవగాహన ఉంది కాబట్టి సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలని దేశవ్యాప్తంగా అధికారికంగా జరుపుతారని ఆశిస్తున్నామమన్నారు. జాతి ఔన్నత్యం కోసం, సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా ముందు వరుసలో ఉంటామన్నారు.

# బీజేపీ నేతలకు పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ కౌంటర్

## మోదీ పుట్టుకతో బీసీ కాదని, బండి సంజయ్ మాత్రం పుట్టుకతో ఓబీసీ అని వ్యాఖ్య

**ఈ-కబురు, హైదరాబాద్**

ఫిబ్రవరి 15 : పుట్టుకతో బండి సంజయ్ ఓబీసీ, పుట్టుకతో మోదీ బీసీ కాదని.. ఓబీసీ ముసుగులో మోదీ బీసీలకు చేసిందేమీ లేదంటూ టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. కుల గణన దేశ చరిత్రలో నిలిచిపోయే అంశం. రేవంత్ మాటలకు బీజేపీ నేతలు హైరానా పడుతున్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ ఏదేదో మాట్లాడుతున్నారంటూ మహేష్ గౌడ్ దుయ్యబట్టారు.

బీసీల మీద బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే జన గణనతో పాటు కుల గణన చేయాలి. కుల గణన రీ సర్వే పూర్తి అయ్యాక చట్టం చేస్తాం. 9వ షెడ్యూల్ చట్ట సవరణ చేసి దేశంలోని బీసీలకు కేంద్రంలో ఉన్న బీజేపీ మేలు చేయాలి. సీఎం రేవంత్.. మోదీ కులం గురించి తప్పుగా మాట్లాడలేదు.. అమిత్ షా కూడా దీనిని అంగీకరించారు. 24-7-1994న ఓసీ నుంచి ఓబీసీలలో చేర్చారు.

గాంధీ కుటుంబం త్యాగాలు మర్చిపోయి బీజేపీ నేతలు మాట్లాడుతున్నారు. బీజేపీ నేతలు దేశం కోసం ఏం త్యాగం చేశారు?. రాహుల్ గాంధీ కులం దేశ ప్రజలకు తెలుసు.




రాహుల్ గాంధీ కులం అడుగుతున్న మీరు దేశంలో కుల గణన చేసి ఆయన ఇంటికి వెళ్లి అడగండి. సోనియా గాంధీ ఇటలీలో పుట్టిన కానీ భారతీయతను పుణికి పుచ్చుకుంది. ఇప్పటికే డిల్లీ స్కాం బయట పడింది. పింక్ బుక్ ఓపెన్ చేస్తే ఇంకా ఎన్ని స్కాంలు బయట పడతాయో తెలియదు. అందుకే పింక్ బుక్ ఓపెన్ చేయొద్దని కవితకు సూచనలు చేస్తున్నా" అంటూ మహేష్ గౌడ్ ఎద్దేవా చేశారు.



కొందరు ఎక్కువ స్టోరేజ్ ఉన్న ఫోన్స్ ఇష్టపడతారు, మరికొందరు ఎక్కువ బ్యాటరీ కెపాసిటీ ఉన్న మొబైల్స్ కొనడానికి ఆసక్తి చూపుతారు. ఇంకొందరు హై క్వాలిటీ కెమెరా ఉన్న స్మార్ట్‌ఫోన్స్ కోసం ఎగబడతారు. ఈ కథనంలో ఐఫోన్ లాంటి కెమెరా కలిగిన ఆండ్రాయిడ్ ఫోన్స్ గురించి తెలుసుకుందాం

## ఐఫోన్ లాంటి కెమెరా కోసం..

# ఉత్తమ ఆండ్రాయిడ్ ఫోన్స్ ..



### ఒప్పో ఫైండ్ ఎక్స్8 ప్రో

అద్భుతమైన కెమెరా కలిగిన ఫోన్ల జాబితాలో.. ఒప్పో ఫైండ్ ఎక్స్8 ప్రో ఒకటి. క్వాడ్-కెమెరా సెటప్ కలిగిన ఈ ఫోన్‌లో 1 ఇంచ్ సోనీ %ఱ్%-900 ప్రైమరీ సెన్సార్, 6%ఇ% ఆప్టికల్ జూమ్‌తో పెరిస్కోప్ టెలిఫోటో లెన్స్, మాక్రో కెపాసిటీతో అల్ట్రా-వైడ్ షూటర్ ఉన్నాయి. ఈ ఫోన్ 6.82 ఇంచెస్ డిస్‌ప్లే పొందుతుంది. దీని ధర ఎక్కువే అయినప్పటికీ.. మంచి కెమెరా కావాలనుకునే వారికి బెస్ట్ ఆప్షన్స్ అనే చెప్పాలి.

### నథింగ్ ఫోన్ 3ఏ

ఈ ఫోన్ ఇంకా మార్కెట్లో లాంచ్ కాలేదు. కానీ టీజర్‌లోనే కెమెరా క్వాలిటీ ఎలా ఉందో తెలిసిపోయింది. ఇందులో 50 మెగాపిక్సెల్ డ్యూయల్ కెమెరా సిస్టమ్, స్నాప్‌డ్రాగన్ 7ఎస్ జెన్ 2 చిప్, 6.7 ఇంచెస్ డిస్‌ప్లే ఉండనున్నాయి. ఇతర స్మార్ట్‌ఫోన్లతో పోలిస్తే.. దీని ధర కొంత తక్కువగానే ఉంటుందని సమాచారం.

### నుబియా జెడ్70 అల్ట్రా

అత్యుత్తమ కెమెరా సెటప్ కలిగిన స్మార్ట్‌ఫోన్ల జాబితాలో.. నుబియా జెడ్70 అల్ట్రా ఒకటి. ఇందులో 50 మెగాపిక్సెల్ మెయిన్ కెమెరా 35 మీమీ సమానమైన లెన్స్‌తో వస్తుంది. కాబట్టి యూజర్లకు మంచి కెమెరా ఎక్స్‌పీరియన్స్ అందిస్తుంది. విభిన్న ఫోటోగ్రఫీ అవసరాలను తీర్చడానికి ఈ మొబైల్ పనికొస్తుంది. దీని ధర కూడా కొంత ఎక్కువే.

### లావా అగ్ని 3

లావా అగ్ని 3 మొబైల్ కూడా.. మంచి కెమెరా సెటప్ పొందుతుంది. ఇది %ూ×ూ%తో 64 మెగా పిక్సెల్ ప్రైమరీ కెమెరా, 8 మెగా పిక్సెల్ అల్ట్రా-వైడ్ లెన్స్, 32 మెగా పిక్సెల్ సెల్ఫీ షూటర్ వంటివి పొందుతుంది. ఈ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7050 చిప్‌సెట్ కలిగి మంచి పనితీరును అందిస్తుంది. 6.78 ఇంచెస్ 120 %ఎఓ% డిస్‌ప్లే కలిగిన ఈ ఫోన్ 5000 యాంపియర్ బ్యాటరీ పొందుతుంది.

# ట్రంప్ మరో ప్రకటన..

జనవరి 20న పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి అమెరికా అధ్యక్షుడు 'డొనాల్డ్ ట్రంప్' కీలక నిర్ణయాలను తీసుకుంటూ.. మిత్ర దేశాలను, శత్రుదేశాలను భయానికి గురిచేస్తున్నారు. పన్నుల విషయంలో తగ్గేదే లే అన్నట్లు.. సంచలన ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. ఇప్పుడు తాజాగా దిగుమతి చేసుకున్న కార్లపై సుంకాలను ప్రకటించాలని యోచిస్తున్నట్లు పేర్కొన్నారు

కార్ల మీద మాత్రమేనా.. ఆటోమొబైల్ ఉత్పత్తుల మీద కూడా సుంకాలను విధిస్తారా? అనే విషయం తెలియాల్సి ఉంది. ఆదాయాన్ని పెంచడానికి, వాణిజ్య అసమానతలను పరిష్కరించడానికి సుంకాలు విధించడం అవసరమని ట్రంప్ పేర్కొన్నారు

అమెరికాలో అమ్ముడవుతున్న కార్లలో దాదాపు 50 శాతం ఆ దేశంలోనే తయారవుతున్నాయి. దిగుమతులలో సగం మెక్సికో.. కెనడా నుంచి వస్తున్నాయి. మిగిలిన సగం జపాన్, దక్షిణ కొరియా, జర్మనీ, బ్రిటన్, ఇటలీ, స్వీడన్ దేశాలు దిగుమతి చేస్తున్నాయి

## ఏప్రిల్ 2 నుంచి అమలు!?



ఉక్కు, అల్యూమినియం దిగుమతి మీద 25 శాతం సుంకం ప్రకటించినప్పుడు.. ఫోర్డ్ సీఈఓ జిమ్ ఫర్లీ విమర్శించారు. ట్రంప్ తీసుకున్న నిర్ణయం కార్ల ధరలను విపరీతంగా పెంచుతుందని, మా సరఫరా గొలుసులకు కూడా అంతరాయం కలిగిస్తుందని అన్నారు. ట్రంప్ పరిపాలనలోనే చర్చలు జరిపిన యునైటెడ్ స్టేట్స్-మెక్సికో-కెనడా ఒప్పందానికి కూడా ప్రతికూలత కలుగుతుందని పేర్కొన్నారు

మార్చి 12 నుంచి ప్రారంభమయ్యే అన్ని ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై సుంకాలకు సంబంధించిన ప్రణాళికలను అధ్యక్షుడు ఇటీవల నిర్ధారించారు. అయితే డెట్రాయిట్ ఆటోమేకర్లు జనరల్ మోటార్స్, ఫోర్డ్, స్టెల్లాంటిస్ వంటి వాటికి ప్రాతినిధ్యం వహిస్తున్న అమెరికన్ ఆటోమోటివ్ పాలసీ కౌన్సిల్.. మెక్సికో %డ% కెనడాపై ప్రతిపాదిత సుంకాలను తగ్గించాలని ట్రంప్‌కు పిలుపునిచ్చింది



# మొదటి రోజే రూ.8,472 కోట్ల బుకింగ్‌లు

మహీంద్రా అండ్ మహీంద్రా కొత్త కార్ల కొనుగోలు కోసం వినియోగదారులు ఆసక్తి కనబరిచారు. కంపెనీ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీలకు రికార్డు స్థాయి బుకింగ్‌లు అందినట్లు పేర్కొంది. సంస్థ ఇటీవల ఆవిష్కరించిన ఎక్స్ఈవీ 9ఈ, బీఈ6ల మొదటి రోజు బుకింగ్ విలువ రూ.8,472 కోట్లుగా నమోదైంది. సుస్థిర, పర్యావరణ అనుకూల ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) కోసం పెరుగుతున్న డిమాండ్‌ను ఈ బుకింగ్‌లు హైలైట్ చేస్తున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్లో మహీంద్రా సంస్థ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తున్నట్లు నిపుణులు అంచనా వేస్తున్నారు.

మహీంద్రా ఎలక్ట్రిక్ వాహనాలను విస్తృత శ్రేణి వినియోగదారులు ఆదరిస్తున్నారని మొదటి రోజు బుకింగ్ డేటా సూచిస్తుంది. మొత్తం బుకింగ్స్‌లో ఎక్స్ ఈవీ 9ఈ 56 శాతం, బీఈ 6 44 శాతం వాటాను దక్కించుకున్నాయి. రెండు మోడళ్లు విభిన్న కస్టమర్ అవసరాలను ఆకట్టుకునే ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీ, అధునాతన ఫీచర్లు, లగ్జరీల సదుపాయాలను కలిగి ఉన్నట్లు అధికారులు తెలిపారు. బుకింగ్‌లను పరిశీలిస్తే 79 కిలోవాట్ల బ్యాటరీని కలిగి ఉన్న టాప్ ఎండ్ వేరియంట్ ప్యాక్ త్రీకి డిమాండ్ అధికంగా ఉన్నట్లు తెలిసింది. మొత్తం బుకింగ్‌లలో ప్యాక్ త్రీ వేరియంట్ 73% వాటాను కలిగి ఉంది. ఇది లాంగ్ రేంజ్ ఎలక్ట్రిక్ సామర్థ్యాన్ని అందించే వాహనం అని కంపెనీ పేర్కొంది.

# బంగారం భారీగా తగ్గిందోచ్..

దేశంలో కొన్ని రోజులుగా ఆగకుండా పెరుగుతున్న బంగారం ధరలు నేడు భారీగా దిగివచ్చాయి. ఆల్‌టైమ్ హైకి చేరుకున్న పసిడి ధరలు భారీగా తగ్గడంతో కొనుగోలుదారుల్లో ఉత్సాహం నింపుతోంది. బంగారం ధరలు ద్రవ్యోల్బణం, గ్లోబల్ ధరలలో మార్పు, సెంట్రల్ బ్యాంక్ గోల్డ్ రిజర్వ్, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, నగల మార్కెట్‌లతో సహా అనేక అంతర్జాతీయ కారకాలపై ఆధారపడి ఉంటాయి. నేటి బంగారం ధరలు ఏయే ప్రాంతాల్లో ఎలా ఉన్నాయనేది ఈ కథనంలో తెలుసుకుందాం.

ఈ తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు

తెలుగు రాష్ట్రాల్లో బంగారం ధరలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు వంటి ప్రాంతాల్లో 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 78,900, 24 క్యారెట్ల పసిడి రేటు రూ. 86,070 వద్ద ఉన్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు రూ.1000, రూ.1090 చొప్పున తగ్గాయి.

ఇతర ప్రాంతాల్లో..

దేశ రాజధాని ఢిల్లీ ప్రాంతంలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల రేటు రూ.86,220 వద్ద, 22 క్యారెట్ల పసిడి ధర రూ.79,050 వద్ద ఉన్నాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు రూ.1000, రూ.1090 చొప్పున క్షీణించాయి.


చైన్నైలో బంగారం ధరల విషయానికి వస్తే.. ఇక్కడ 22 క్యారెట్ల పసిడి రేటు రూ. 78,900 వద్ద, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 86,070 వద్దకు వచ్చాయి. నిన్నటితో పోలిస్తే వీటి ధరలు రూ.1000, రూ.1090 చొప్పున కరిగాయి. బెంగళూరు, ముంబై ప్రాంతాల్లోనూ ఇవే ధరలు ఉన్నాయి.


వెండి ధరలు

దేశవ్యాప్తంగా వెండి ధరల్లో నేడు ఎలాంటి కదలిక లేదు. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడ, చెన్నై, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో వెండి కేజీ ధర రూ.1,08,000 వద్ద, ఢిల్లీలో రూ. 1,00,500 వద్ద నిలకడగా కొనసాగుతున్నాయి.









# మెటా ఇండియా-యూఎస్ సముద్రగర్భ కేబుల్ ప్రాజెక్ట్

గ్లోబల్ డిజిటల్ కనెక్టివిటీని పెంపొందించే లక్ష్యంతో భారతదేశం, యునైటెడ్ స్టేట్స్‌ను కలిపే సముద్రగర్భ కేబుల్ ప్రాజెక్టును ఆవిష్కరించేందుకు మెటా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పింది. ఈ ప్రాజెక్ట్ కోసం బిలియన్ డాలర్ల పెట్టుబడికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. 50,000 కిలోమీటర్లకు పైగా విస్తరించి ఉన్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రపంచంలోనే అతి పొడవైన, అత్యధిక సామర్థ్యం కలిగిన సముద్రగర్భ కేబుల్ వ్యవస్థగా అవతరించనుంది.

'ప్రాజెక్ట్ వాటర్ వర్త్'గా పిలిచే ఈ సముద్రగర్భ కేబుల్ ప్రాజెక్టు భారత్, అమెరికా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా, ఇతర కీలక ప్రాంతాలను కలుపుతుంది. మెటా అప్లికేషన్లు, సర్వీసులను బలోపేతం చేసేందుకు ఈ ప్రాజెక్ట్ కీలకపాత్ర పోషిస్తుందని కంపెనీ తెలిపింది. ఈ ప్రాజెక్ట్ పనులు ఈ ఏడాదే ప్రారంభం కానున్నాయని, వచ్చే ఐదేళ్లలో ఇది పూర్తవుతుందని అంచనా వేస్తుంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయిన నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. ఈ సమయంలో ఇలాంటి ప్రకటనలు రావడం చర్చనీయాంశమైంది.

### సాంకేతిక పురోగతి

కంపెనీ 'రూటింగ్' అనే కొత్త సాంకేతికత ద్వారా 7,000 మీటర్ల సముద్ర లోతులో కేబుళ్లను ఏర్పాటు చేస్తారని మెటా ప్రతినిధి తెలిపారు.

# ఆ పనుల నుంచి బయటకు రండి

## - రకుల్ ప్రీత్‌సింగ్



**ఈతరం ప్రేక్షకులను సైతం అలరిస్తున్న నటి రకుల్‌ప్రీత్‌సింగ్. ఇంతకుముందు దక్షిణాదిలో టాప్ హీరోయిన్‌గా వెలిగిన ఈ బ్యూటీ తమిళంలో తడైయరతాక్క చిత్రంతో ఎంట్రీ ఇచ్చారు. ఆ తరువాత ఎన్నమో ఎదో, ధీరన్ అధికారం ఒండ్రు, దేవ్, ఇండియన్ 2, అయలాన్ వంటి పలు చిత్రాల్లో నటించారు. అదేవిధంగా తెలుగు, కన్నడం, హిందీ భాషల్లో నటించి బహుభాషా నటిగా పేరు పొందారు. ప్రస్తుతం హిందీ చిత్రాలపైనే పూర్తి దృష్టి పెడుతున్న ఈ భామ తాజాగా అజయ్‌దేవగన్, మాధవన్‌లతో కలిసి దే దే ప్రాయ్ దే%-%2 చిత్రంలో నటిస్తున్నారు.**

ఇక తమిళంలో కమలహాసన్‌తో కలిసి నటించిన ఇండియన్%-%3 చిత్రం త్వరలో తెరపైకి రావడానికి రెడీ అవుతోంది. ఈ సందర్భంగా రకుల్‌ప్రీత్‌సింగ్ తన ఇన్‌స్టాగామ్‌లో ఒక పోస్ట్ చేశారు. అందులో అలవాటైన పనుల నుంచి, ప్రాంతాల నుంచి బయటకు రండి. సౌకర్యంగా అలవాటైన ప్రాంతమే మీకు విరోధి. అలవాటైన ప్రాంతం అందంగా ఉంటుంది. అయితే అది మిమ్మల్ని ఏ విషయంలోనూ ఎదగనీయదు అని ఎవరో చెప్పారు.

ప్రజలు సోంబేరితనంగా మారడానికి కారణం వారికి అన్నీ రేపే కావాలి భావించడమే. ఎందుకంటే వారు తాము ఉన్న ప్రాంతాల్లో సౌకర్యంగా ఉ ండడమే. ఒక పనిచేయడం నుంచి మారాలనుకోవడం లేదు. నిత్యం చేసే పని మీకు సులభంగా ఉండవచ్చు. అయితే అది మిమ్మల్ని ఎదగనీయదు. ఎదగాలంటే మీరు అలవాటైన ప్రాంతం నుంచి బయటకు రావాలి. కఠినమైన విషయాలను చేయాలి. నా స్వభావం చాలా బలమైనది. అధికంగా నేను ప్రేమించుకుంటాను. కొత్తదనాన్ని కోరుకునే వ్యక్తిని నేను అని రకుల్ పేర్కొన్నారు.



● బాక్సాఫీస్‌పై

# బిగ్గెస్ట్ ఓపెనింగ్స్, ఎన్ని కోట్లంటే..?

**విక్కీ కౌశల్, రష్మిక ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఛావా'. మరాఠా రాజు ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత కథతో తెరకెక్కిన ఈ చిత్రం ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చి..తొలి రోజే హిట్ టాక్‌కి అందుకుంది. విక్కీ యాక్టింగ్‌తో పాటు దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ మేకింగ్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. చాలా అద్భుతంగా తీశారని సినిమా చూసిన ప్రేక్షకులు చెబుతున్నారు. పాజిటివ్ టాక్ రావడంతో తొలి రోజే ఈ చిత్రం రికార్డు స్థాయిలో కలెక్షన్స్‌ని రాబట్టింది.**

మొదటి రోజు ఈ చిత్రం దాదాపు రూ.31 కోట్లు వసూలు చేసిందని ట్రేడ్ వర్గాల అంచనా వేశాయి. ఈ ఏడాదిలో బాలీవుడ్‌లో ఇదే బిగ్గెస్ట్ ఓపెనింగ్. విక్కీ కౌశల్ కెరీర్‌లోనే ఈ స్థాయి ఓపెనింగ్స్ రాబట్టిన తొలి చిత్రంగా 'ఛావా' నిలిచింది. గతంలో విక్కీ నటించిన సినిమాలలో తొలి రోజు అత్యధికంగా బాడ్ న్యూజ్(2024) రూ.8.62 కోట్లు, సామ్ బహదూర్ రూ.5.75 కోట్లు, జరా హాట్కే జరా బచ్కే రూ.5.49 కోట్లు సాధించాయి. ఛావా సినిమాకు పాజిటివ్ టాక్ రావడంతో వీకెండ్‌లో కలెక్షన్స్ భారీగా పెరిగే చాన్స్ ఉందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి.

### విక్కీపై ప్రశంసలు..

'ఛావా'విజయంలో విక్కీ కౌశల్ కీలక పాత్ర పోషించాడు. శంభాజీగా విక్కీ కౌశల్‌ను తప్ప మరొకరిని ఊహించుకోలేని విధంగా నటించాడని పలు వెబ్‌సైట్స్ తమ రివ్యూలో తెలిపాయి. వార్ యాక్షన్స్ అదరగొట్టేశాడట. క్లైమాక్స్ ఫైట్ సీన్‌లో వీక్కీ రుద్ర తాండవం చేశాడని చెబుతున్నారు. శంభాజీ భార్య ఏసుబాయిగా రష్మిక కూడా తనదైన నటనతో ఆకట్టుకుంది. ఉటేకర్ ఎంచుకున్న పాయింట్‌లో గొప్ప కథ, ఊహించని ట్విస్ట్‌లు లేకపోయినా శంభాజీ పాత్ర, యాక్షన్ సీక్వెన్స్ సినిమాను నిలబెట్టాయి.

# తమన్‌కి ఖరీదైన కారుని గిఫ్ట్‌గా ఇచ్చిన బాలయ్య.. ధర ఎంతంటే?

మ్యూజిక్ డైరెక్టర్ తమన్‌కి హీరో బాలకృష్ణఖరీదైన కారుని బహుమతి ఇచ్చాడు. న్యూ బ్రాండెండ్ పోర్ష్చే కారుని బాలయ్య స్వయంగా కొని, రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చారు . దీని విలువ మార్కెట్‌లో కోటిన్నర వరకు ఉంటుంది. ప్రీమియంది అయితే దాదాపు రూ.2 కోట్ల వరకు ఉ ంటుందట. ఓ సంగీత దర్శకుడికి బాలయ్య ఇంత ఖరీదైన బహుమతి ఇవ్వడం ఇదే మొదటి సారి. కొత్త కారుతో బాలయ్య, తమన్ దిగిన ఫోటోలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.



### తమన్ రెచ్చిపోతాడు

**బాలయ్య సినిమాకు సంగీతం అందించే అవకాశం వస్తే చాలు తమన్ రెచ్చిపోతాడు. ఎంతలా అంటే ఆయన ఇచ్చే బీజీఎంకి థియేటర్స్‌లో బాక్సులు బద్దలైపోయేలా. అఖండ సినిమా భారీ విజయం సాధించడంలో తమనే కీలక పాత్ర పోషించాడు. అదిరిపోయే పాటలతో పాటు అద్భుతమైన బీజీఎం అందించాడు.**

ఆ తర్వాత వీర సింహారెడ్డి, భగవంత్ కేసరీ చిత్రాలకు కూడా అదిరిపోయే నేపథ్య సంగీతాన్ని అందించాడు. వీరసింహారెడ్డి బీజీఎం ఇప్పటికీ ఫ్యాన్స్ ఫేవరేట్. సోషల్ మీడియాలో బాలయ్య ఎలివేషన్ వీడియోలన్నింటికి ఈ మూవీ బీజీఎంనే వాడుతారు. ఇక ఇటీవల రిలీజైన డాకు మహారాజ్‌కు కూడా తమన్ అద్భుతమైన నేపథ్య సంగీతాన్ని అందించాడు. అందుకే బాలయ్యకు తమన్ అంటే విపరీతమైన ప్రేమ. ముద్దుగా తమ్ముడు అని పిలుచుకుంటాడు. ప్రస్తుతం వీరిద్దరి కాంబినేషన్‌లో 'అఖండ 2' చిత్రం తెరకెక్కుతుంది.

# సొంతూరినే మర్చిపోతావా..



### రష్మికపై కన్నడ ఫ్యాన్స్ ఫైర్!

**నేషనల్ క్రష్ రష్మికపై కర్ణాటక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పుట్టిన ఊరిని మర్చిపోయావంటూ ఆమెపై మండిపడుతున్నారు. దీనికి కారణం 'ఛావా' ప్రమోషన్స్ ఈవెంట్‌లో రష్మిక చేసేన వ్యాఖ్యలే. విక్కీ కౌశల్, రష్మిక జంటగా నటించిన హిందీ చిత్రం 'ఛావా'. ఈ మూవీ ఈ నెల 14న విడుదలై హిట్ టాక్‌తో దూసుకెళ్తుంది. రిలీజ్‌కి ముందు ముంబైలో జరిగిన ఓ ఈవెంట్‌లో రష్మిక పాల్గొంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తాను హైదరాబాద్ నుంచి వచ్చానని చెప్పింది. ఈ వ్యాఖ్యలు కర్ణాటకలో చర్చకు దారీ తీశాయి. పుట్టిన ప్రాంతం(కర్ణాటక) పేరు చెప్పడానికి రష్మికకు వచ్చిన సమస్య ఏంటంటూ కన్నడ ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.**

కర్ణాటకలోని కొడగు జిలా విరాజ్ పేట రష్మిక జన్మస్థలం. కిరిక్ పార్టీ అనే కన్నడ సినిమాతో ఆమె చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. 'ఛలో'తో తెలుగులోకి అడుగుపెట్టింది. గీత గోవిందం సినిమాలో సూపర్ హిట్ అందుకుంది. ఆ తర్వాత టాలీవుడ్‌లో వరస సినిమాలు చేస్తూ స్టార్ హీరోయిన్ లిస్ట్‌లోకి చేరిపోయింది. పుష్ప చిత్రంతో నేషనల్ క్రష్‌గా మారింది.

అయితే ఛావా ప్రమోషనల్ ఈవెంట్‌లో తన సొంతూరు హైదరాబాద్ అన్నట్లుగా మాట్లాడడంతో కన్నడ ఫ్యాన్స్ తీవ్రంగా హర్ట్ అయ్యారు. సోషల్ మీడియా వేదికగా తమ అసంతృప్తిని తెలియజేస్తూ రష్మికను ట్రోల్ చేస్తున్నారు. వరుస హిట్లు వచ్చే సరికి సొంతూరును మర్చిపోవడం సరైన పద్ధతి కాదంటూ ట్వీట్స్ చేస్తున్నారు.



### సినిమా తీయడం సులభం కాదు: మంచు మనోజ్

"ఈ రోజుల్లో సినిమా తీయడం అంత సులభం కాదు. ఇలాంటి పరిస్థితుల్లో ఎంతో ఫ్యాషన్‌తో 'జగన్నాథ్' చిత్రం తీశారు. కోటి రూ పాయలతో తీసిన సినిమా చిన్నది, వెయ్యి కోట్లతో తీసినది పెద్ద చిత్రం అనడానికి లేదు. ఏదైనా సినిమానే. కాకపోతే ఆ సినిమా బాగుందా? బాగాలేదా అనేదే ఉంటుంది" అని నటుడు మంచు మనోజ్ అన్నారు.

రాయలసీమ భరత్, ప్రీతి జంటగా నటించిన చిత్రం 'జగన్నాథ్'. భరత్, సంతోష్ దర్శకత్వంలో పీలం పురుషోత్తం నిర్మించారు. ఈ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌కి ముఖ్య అతిథిగా హాజరైన మంచు మనోజ్ మాట్లాడుతూ%-% "భరత్‌కి 'జగన్నాథ్' తొలి సినిమా అయినప్పటికీ ఎంతో ప్రొఫెషనల్‌గా నటించాడు. ఈ మూవీ హిట్ కావాలి" అన్నారు.

'అతడొక సూపర్ స్టార్..

# దుబాయ్‌లో దుమ్ములేపుతాడు'

టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ తన రీఎంట్రీలో సత్తాచాటలేకపోతున్నాడు. దాదాపు ఏడాది తర్వాత గాయం నుంచి కోలుకుని అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన షమీ తన మార్క్ చూపించలేకపోతున్నాడు. తన రిథమ్‌ను తిరిగి పొందడానికి ఈ బెంగాల్ స్టార్ సీమర్ తీవ్రంగా శ్రమిస్తున్నాడు.



స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరిగిన టీ20, వన్డే సిరీస్‌లో షమీ తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయాడు. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ రూపంలో షమీ మరో సవాలు ఎదురు కానుంది. ఈ టోర్నీకి పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా దూరం కావడంతో భారత ఫాస్ట్ బౌలింగ్ ఎటాక్‌కు షమీనే నాయకత్వం వహించాలి.

అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్యాతో కూడా పేస్ త్రయాన్ని ముందుకు నడిపించాల్సిన బాధ్యత షమీపైనే ఉంది. అయితే షమీ తన రిథమ్‌ను అందుకుంటే అపడం ఎవరి తరం కాదు. ఇప్పటికే 2023 వన్డే వరల్డ్‌కప్‌లో తనంటో ఈ స్పీడ్ స్టార్ నిరూపించుకున్నాడు. ఈ నేపథ్యంలో షమీపై భారత మాజీ ఫీల్డింగ్ కోచ్ రాబిన్ సింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో షమీ దుమ్ములేపుతాడని రాబిన్‌సింగ్ జోస్యం చెప్పాడు. కాగా రాబిన్ సింగ్ ప్రస్తుతం ఇంటర్నేషనల్ టీ20 లీగ్‌లో ఎంఐ ఎమిరేట్స్ ప్రధాన కోచ్‌గా ఉన్నాడు. దీంతో దుబాయ్ స్టేడియంలో పిచ్ ఎలా ఉంటుందో అతడికి బాగా తెలుసు. ఈ క్రమంలోనే దుబాయ్ వికెట్ షమీకి సరిగ్గా సెట్ అవుతాందని రాబిన్ సింగ్ అంచనా వేశాడు.

"దుబాయ్ వికెట్‌పై రాత్రి పూట బౌలింగ్ చేయడం కొంచెం కష్టమనే చెప్పాలి. మంచు కారణంగా బంతి బౌలర్ల చేతి నుంచి జారిపోయే అవకాశముంది. అయితే ప్రస్తుతం ఇక్కడ మంచు విస్తృతంగా లేదు. ఈ వికెట్‌పై రాత్రిపూట బ్యాటింగ్ చేయడానికి అనుకూలంగా ఉంటుంది.

పరుగులు సునాయసంగా రాబట్టవచ్చు. కానీ ఈ పరిస్థితులను మంచి సీమ్ బౌలర్ అయితే తనకు తగ్గట్టు మలుచుకుంటాడు. షమీలాంటి స్పీడ్ స్టార్‌కు ఈ వికెట్ సరిగ్గా సరిపోతుంది. ఎందుకంటే సరైన లెంగ్త్‌తో పాటు గుడ్ ఏరియాలలో అతడు హిట్ చేస్తాడు. షమీ పర్ఫెక్ట్ సీమ్ పొజిషన్ కలిగి ఉన్నాడని" ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాబిన్ సింగ్ పేర్కొన్నాడు. కాగా ఈ మెగా టోర్నీలో భారత్ తమ తొలి మ్యాచ్‌లో ఫిబ్రవరి 20న దుబాయ్ వేదికగా బంగ్లాదేశ్‌తో తలపడనుంది.

### ఛాంపియన్స్ ట్రోఫీకి భారత జట్టు

**రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, హార్దిక్ పాండ్య, కుల్‌దీప్ యాదవ్, హర్షిత్ రాణా, షమీ, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి**



# రోహిత్ శర్మ ఇంకో 183 పరుగులు చేస్తే...

**ఇంగ్లండ్‌తో స్వదేశంలో వన్డే సిరీస్‌ను ఘనంగా ముగించిన టీమిండియా తదుపరి చాంపియన్స్ ట్రోఫీ-2025తో బిజీ కానుంది. బట్లర్ బృందాన్ని 3-0తో క్లీన్‌స్వీప్ చేసిన రోహిత్ సేన.. ఆత్మవిశ్వాసంతో ఈ ఐసీసీ టోర్నమెంట్లో అడుగుపెట్టనుంది.**

ఇక ఫిబ్రవరి 19 నుంచి పాకిస్తాన్ వేదికగా ఈ మెగా ఈవెంట్ ఆరంభం కానుండగా.. టీమిండియా మాత్రం తమ మ్యాచ్‌లన్నీ తటస్థ వేదికైన దుబాయ్‌లో ఆడనుంది. లీగ్ దశలో భాగంగా తొలుత బంగ్లాదేశ్‌తో ఫిబ్రవరి 20న.. అనంతరం ఫిబ్రవరి 23న చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో.. ఆ తర్వాత మార్చి 2న న్యూజిలాండ్‌తో భారత జట్టు తలపడనుంది.

### అరుదైన రికార్డు ముంగిట హిట్‌మ్యాన్

ఈ నేపథ్యంలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను ఓ ప్రపంచ రికార్డు ఊరిస్తోంది. దుబాయ్‌లో చరిత్ర సృష్టించేందుకు హిట్‌మ్యాన్ ఇంకా 183 పరుగుల దూరంలో ఉన్నాడు. కాగా గత కొంతకాలంగా పేలవ ఫామ్‌తో సతమతమైన రోహిత్ శర్మ ఇంగ్లండ్‌తో రెండో వన్డే సందర్భంగా వింటేజ్ హిట్‌మ్యాన్‌ను గుర్తు చేశాడు.

డెబ్బై ఆరు బంతుల్లోనే వంద పరుగుల మార్కు అందుకున్న రోహిత్ శర్మ... తన వన్డే కెరీర్‌లోనే రెండో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేశాడు. కటక్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో మొత్తంగా పన్నెండు ఫోర్లు, ఏడు సిక్స్‌ల సాయంతో 119 పరుగులు చేశాడు. అయితే, తదుపరి మ్యాచ్‌లో మాత్రం పేసర్ మార్క్ వుడ్ సంధించిన సూపర్ డెలివరీని ఆడలేక.. మళ్లీ విఫలమై ఒక్క పరుగుకే పెవిలియన్ చేరాడు.

### ఇంకో 183 పరుగులు జతచేశాడంటే

ఇక తదుపరి రోహిత్ శర్మ దుబాయ్ వేదికగా ఐసీసీ వన్డే టోర్నీ చాంపియన్స్ ట్రోఫీ బరిలో దిగనున్నాడు. కాగా దుబాయ్‌లో ఇప్పటి వరకు అతడు వన్డేల్లో 317 పరుగులు సాధించాడు. ఈ ఈవెంట్ సందర్భంగా ఇందుకు ఇంకో 183 పరుగులు జతచేశాడంటే.. దుబాయ్‌లో అత్యధిక వన్డే పరుగులు సాధించిన బ్యాటర్‌గా రోహిత్ శర్మ చరిత్రకెక్కుతాడు.

ప్రస్తుతం ఈ ప్రపంచ రికార్డు స్కాట్లాండ్‌కు చెందిన రిచీ బెరింగ్‌టన్ పేరిట ఉంది. అతడు ఇప్పటి వరకు దుబాయ్‌లో వన్డేల్లో 424 పరుగులు సాధించాడు. టీమిండియా మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ 342 పరుగులతో భారత బ్యాటర్లలో టాప్‌లో కొనసాగుతున్నాడు.

కాగా వన్డేల్లో ఇప్పటి వరకు ఎవరికీ సాధ్యం కాని రీతిలో రోహిత్ శర్మ మూడు డబుల్ సెంచరీలు సాధించాడు. వన్డేల్లో అతడి అత్యధిక స్కోరు 264. ఇక మొత్తంగా ఇప్పటి వరకు టీమిండియా తరఫున 260 వన్డేలు పూర్తి చేసుకుని 10988 పరుగులు సాధించాడు. అతడి ఖాతాలో 338 వన్డే సిక్సర్లు ఉన్నాయి.

### చాంపియన్స్ ట్రోఫీ-2025కి టీమిండియా

రోహిత్ శర్మ(కెప్టెన్), శుబ్‌మన్ గిల్(వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్(వికెట్ కీపర్), రిషభ్ పంత్(వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్, రవీంద్ర జడేజా, వరుణ్ చక్రవర్తి.

# 'ప్రతీ మ్యాచ్ గెలవడమే లక్ష్యం'

**'ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్'పై భారత పురుషుల హాకీ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ వ్యాఖ్య**

**తొలి పోరులో నేడు ఇంగ్లండ్‌తో 'ఢీ' స్టార్ స్పోర్ట్స్3, జియోహాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం**

వచ్చే ఏడాది హాకీ ప్రపంచకప్ జరగనున్న నేపథ్యంలో... నేరుగా మెగా టోర్నీకి అర్హత సాధించేందుకు ఎఫ్ఐహెచ్ ప్రొ లీగ్‌లో ప్రతీ మ్యాచ్ గెలవాలనుకుంటున్నామని భారత హాకీ జట్టు కెప్టెన్




హర్మన్‌ప్రీత్ సింగ్ పేర్కొన్నాడు. లీగ్‌లో మంచి ప్రదర్శన కనబర్చి అగ్రస్థానంలో నిలవడమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమని హర్మన్‌ప్రీత్ అన్నాడు. లీగ్‌లో భాగంగా శనివారం తొలి పోరులో స్పెయిన్‌తో భారత్ తలపడుతుంది.

అనంతరం ఆదివారం స్పెయిన్‌తో మరో మ్యాచ్ ఆడుతుంది. ఈ నెల 18న, 19న జర్మనీతో 21, 22న ఐర్లాండ్‌తో... 24, 25న ఇంగ్లండ్‌తో మ్యాచ్‌లు ఆడుతుంది. 'హాకీ ఇండియా లీగ్ నుంచి మా శిక్షణ సాగుతూనే ఉంది. ఫిట్‌నెస్ కాపాడుకుంటూ ప్రాక్టీస్ చేస్తున్నాం. ఆటగాళ్లంతా మంచి ఉత్సాహంగా ఉన్నారు. ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రొ లీగ్‌లో అన్నీ మ్యాచ్‌లు గెలవడమే మా ప్రధాన లక్ష్యం' అని హర్మన్‌ప్రీత్ అన్నాడు.

2026 ఆగస్టులో బెల్జియం, నెదర్లాండ్స్ వేదికగా హాకీ వరల్డ్ కప్ జరగనుంది. 'హాకీ ఇండియా లీగ్ ద్వారా దేశవాళీ ఆటగాళ్ల ప్రతిభ వెలుగులోకి వచ్చింది. వారిని సక్రమంగా వినియోగించుకుంటే భవిష్యత్తులో మరింత మంచి ప్లేయర్లుగా ఎదుగుతారు. స్పెయిన్ గట్టి ప్రత్యర్థి, వారిని తక్కువ అంచనా వేయడం లేదు. మా వరకు అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడంపైనే దృష్టి పెడతాం'అని హర్మన్‌ప్రీత్ పేర్కొన్నాడు.

# చెలరేగిన నాట్ స్కివర్.. ఢిల్లీ టార్గెట్ ఎంతంటే?

మహిళల ప్రీమియర్ లీగ్-2025లో వడోదర వేదికగా ముంబై ఇండియన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లు రాణించారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన ముంబై ఇండియన్స్ 19.1 ఓవర్లలో 164 పరుగులకు ఆలౌటైంది. ముంబై బ్యాటర్లలో ఆల్‌రౌండర్ నాట్ స్కివర్-బ్రంట్ అదరగొట్టింది.

ఇన్నింగ్స్ ఆరంభంలోనే హేలీ మాథ్యూస్ వికెట్‌ను ముంబై కోల్పోయింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన నాట్ స్కివర్ జట్టు బాధ్యతను తన భుజాన వేసుకుంది. బౌండరీలు బాదుతూ స్కోర్ బోర్డును ముందుకు నడిపించింది. ఆమెతో పాటు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ కూడా బ్యాట్ ఝులిపించింది.

స్కివర్-బ్రంట్ 59 బంతుల్లో 13 ఫోర్లతో 80 పరుగులు చేయగా.. హర్మాన్ 22 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 42 పరుగులు చేసింది. మిగితా బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. ఢిల్లీ బౌలర్లలో సదర్లాండ్ మూడు వికెట్లు పడగొట్టగా.. శిఖా పాండే రెండు, క్యాప్సీ, మిన్నీ మణి తలా వికెట్ సాధించారు.



# మేఘాలయలో కలుద్దాం!

## ఉత్తరాఖండ్‌లో ముగిసిన 38వ జాతీయ క్రీడలు

ఉత్తరాఖండ్‌లో అలరించిన జాతీయ క్రీడలు అట్టహాసంగా ముగిశాయి. తదుపరి మేఘాలయ జాతీయ క్రీడల ఆతిథ్యానికి సిద్ధం కానుంది. 2027లో అక్కడ 39వ నేషనల్ గేమ్స్ జరగనున్నాయి. శుక్రవారం మేఘాలయ ముఖ్యమంత్రి కొంగ్‌కల్ సంగ్మా క్రీడాజ్యోతి అందుకోవడంతో దీనికి సంబంధించిన లాంఛన ప్రకియ కూడా ముగిసింది. 18 రోజుల పాటు విజయవంతంగా నిర్వహించిన తాజా జాతీయ క్రీడల్లో సర్వీసెస్ 121 పతకాలతో ఓవరాల్ చాంపియన్‌షిప్ గెలుచుకుంది.

సర్వీసెస్ క్రీడాకారులు 68 స్వర్ణాలు, 26 రజతాలు, 27 కాంస్యాలు గెలిచారు. మహారాష్ట్ర అత్యధికంగా 198 పతకాలు గెలిచినప్పటికీ పసిడి వేట (54 స్వర్ణాలు)లో వెనుకబడిపోవడంతో రెండో స్థానంలో నిలిచింది. 71 రజతాలు, 73 కాంస్యాలు మరాఠా క్రీడాకారులు చేజిక్కించుకున్నారు.



హరియాణా 153 పతకాలు (48 పసిడి, 47 రజతాలు, 58 కాంస్యాలు) మూడో స్థానంలో నిలువగా, ఆతిథ్య ఉత్తరాఖండ్ 24 స్వర్ణాలు, 35 రజతాలు, 44 కాంస్యాలతో మొత్తం 103 పతకాలు సాధించి ఏడో స్థానంలో నిలిచింది. తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ (14 పతకాలు) 18వ స్థానంలో, తెలంగాణ (18 పతకాలు) 26వ స్థానంలో నిలిచాయి.

2036 ఒలింపిక్స్‌కు సిద్ధం: అమిత్ షా

జాతీయ క్రీడల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా విశ్వక్రీడల నిర్వహణకు భారత్ సిద్ధంగా ఉందని చెప్పారు. 'క్రీడల్లో భారత్‌కు బంగారు భవిష్యత్తు ఉంది. 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యమిచ్చేందుకు రెడీగా ఉంది. ఉత్తరాఖండ్ అంటేనే దేవభూమిగా ప్రసిద్ధి. అయితే తాజా ఈవెంట్ నిర్వహణ ద్వారా ఖేల్ భూమి అయ్యింది. కేవలం క్రీడల నిర్వహణే కాదు.

ఆటగాళ్లు రాటుదేలిన తీరు సాధించిన ప్రగతి రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగంలో చేసిన విశేష కృషికి నిదర్శనం. గత జాతీయ క్రీడల్లో ఉత్తరాఖండ్ 21వ స్థానంలో నిలిచింది.